


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 265 గురువారం 15 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



పాఠకులకు ప్రకటనకర్తలు శ్రేయోభిలాషులకు

మకర సంక్రాంతి శుభాకాంక్షలు

నేడు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 16-1-2026) సంచిక వెలువడదు .. (పునర్దర్శనం శనివారం )

## శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

### మార్మోగిన స్వామి శరణం నామస్మరణం

### పులకించిపోయిన అయ్యప్ప భక్తులు



**తిరువనంతపురం,జనవరి14(జర్నలిస్ట్ వార్త);** శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మిగతా 2లో...

## బీసీ రిజర్వేషన్లు ఖరారు

### 117 మున్సిపాలిటీల్లో 26 మున్సిపాలిటీలకు..

### ఆరు కార్పొరేషన్లలో మూడు కార్పొరేషన్లకు రిజర్వ్

**హైదరాబాద్ జనవరి14(జర్నలిస్ట్ వార్త);** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు సహా పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఈ రిజర్వేషన్లను ఖరారు చేయడానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివద్ధి శాఖ 2011 జనాభా లెక్కలను తీసుకుంది. 123 యూఎల్‌బీలకు ఎన్నికలు జరగనుండగా 117 మున్సిపాలిటీలలో 26 మున్సిపాలిటీలు, ఆరు కార్పొరేషన్లలో మూడు మున్సిపల్ కార్పొరేషన్లు బీసీలకు రిజర్వ్ చేయబడ్డాయి. యూఎల్‌బీలలో వార్డులకు రిజర్వేషన్లను ఆ శాఖ బుధవారం ముగించింది. అయితే జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో మున్సి'పోల్స్' నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తును ప్రారంభించింది. కమిషన్ ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది.




## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

### రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

### అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, జనవరి14(జర్నలిస్ట్ వార్త);** సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. 2లో...



## మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

### స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ



2లో.

## కొనసాగుతున్న సరెండర్స్

### మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### 29మంది మావోల లొంగుబాటు

**రాయపూర్, జనవరి14(జర్నలిస్ట్ వార్త);** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుధ్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, మిగతా 2లో...




### మహిళా ఐఏఎస్‌పై అసభ్య కథనాలు

## టీవీ ఛానల్ జర్నలిస్టుల అరెస్ట్

**హైదరాబాద్, జనవరి14(జర్నలిస్ట్ వార్త);** తెలంగాణలో ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచేలా వార్తలు ప్రసారం చేసిన కేసులో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు దూకుడు పెంచారు. తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తరపున సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్‌పై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఓ ఛానల్ ఇన్‌పుట్ ఎడిటర్‌తో పాటు ఇద్దరు రిపోర్టర్లను అరెస్ట్ చేశారు. కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తుండగా ఇన్‌పుట్ ఎడిటర్‌ను అదుపులోకి తీసుకున్నారు మిగతా 2లో...





## పల్లె సీమలు కళకళలాడాలి

### భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

### సంప్రదాయ ముగ్గుల పోటీలు..ఎడ్ల బండ్లపై ఊరేగింపు

### స్థానిక చిన్నారులకు ఆటల పోటీలు..పాల్గొన్న దేవాన్ష్

### గంగిరెద్దుల విన్యాసాలతో సందడిగా నారావారి పల్లె

**కుప్పం జనవరి14(జర్నలిస్ట్ వార్త);** సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు. వరుసగా రెండోరోజు తన స్వగ్రామం మిగతా 2లో...



## కోడి పందాల జోరు..

### పశ్చిమ గోదావరి జిల్లాలో ఏపీ డిప్యూటీ స్పీకర్ సహా పలు నేతల సందడి

### పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో పలు జిల్లాల్లో కోలాహలం

### కోడి పందాలు వీక్షించేందుకు తెలంగాణ నుంచి వచ్చిన జనం

**విజయవాడ, జనవరి14(జర్నలిస్ట్ వార్త);** ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి వేడుకల్లో కోడిపందాలదే ప్రధాన సందడని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు పలుచోట్ల ఏటా సంక్రాంతి పండుగకు కోడిపందాలు నిర్వహిస్తుంటారు. ఈ పందాలను చూడడానికి తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి జనం వస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఈసారి పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన కోడి పందాలలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులతో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పాల్గొని సందడి చేశారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఅమిరంలో జరిగిన ఈ పోటీలలో పాల్గొన్న నేతలు.. పందెం కోళ్లతో ఫొటోలకు ఫోజులిచ్చారు. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలో కోడి పందాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో కోలాహలం నెలకొంది.



## మహిళా ఐఏఎస్‌పై అసభ్య కథనాలు

# టీవీ ఛానల్ జర్నలిస్టుల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)



పోలీసులు. అలాగే.. మహిళా ఐఏఎస్‌ను కించపరిచే విధంగా 44 యూట్యూబ్ ఛానల్స్ కథనాలు ప్రసారం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఆయా యూట్యూబ్ ఛానళ్లపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఛానల్స్ బాధ్యులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు సీసీఎస్ పోలీసుల సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే పలువురిని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో పోలీసుల దూకుడుతో పలువురు యూట్యూబ్ ఛానల్స్ నిర్వాహకులు అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. కాగా.. సీఎం ఫొటో మార్ఫింగ్, మహిళా ఐఏఎస్‌పై అసభ్యకర కథనాలపై తెలంగాణ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు 8 మంది సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి.సజ్జనార్ పర్యవేక్షణలో ఈ బృందం పనిచేస్తోంది. దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీఅయ్యాయి. మరోవైపు మహిళా అధికారిపై అసభ్యకర కథనాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క తీవ్రంగా ఖండించారు. అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అసోసియేషన్లు కూడా ఈ వ్యవహారంపై సీరియస్ అయ్యాయి. ఇలాంటి వార్తలు అధికారుల మనోభావాలను దెబ్బతీస్తాయని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

## స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, **జనవరి14(జర్నలిస్ట్ వార్త);**



పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

# అర్థరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు.

అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమి నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

# కొనసాగుతున్న సరెండర్స్

(మొదటి పేజీ తరువాయి)

జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గిన్నటైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

# తమిళనాడులో 23న మోడీ పర్యటన

## అదేరోజు చెన్నైలో బహిరంగ సభకు ప్లాన్

చెన్నై **జనవరి14(జర్నలిస్ట్ వార్త),** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే తరఫున ప్రచార సభలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 23న రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలిపారు. అదే సమయంలో ముందుగా అనుకున్నట్లు సభను మదురైకి బదులుగా రాజధాని నగరం చెన్నైలో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలు

సమీపిస్తున్న తరుణంలో ఎన్డీయేలో చేరిన అన్నాడీఎంకే ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందంజలో ఉంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాష్ట్రంలో ఎన్డీయేని బలపరచటంపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మదురై నగరంలో ప్రధాని ప్రచార సభ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నిర్ణయించారు. గత వారం బీజేపీ నేత నయినార్ నాగేంద్రన్ మదురై ప్రచార సభకు అనువైన ప్రాంతాలను కూడా పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఉన్నట్టుండి ప్రధాని మోదీ సభను రాజధాని నగరం చెన్నైలో నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర నాయకులు తీసుకున్న ఈ నిర్ణయానికి బీజేపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో నయినార్ నాగేంద్రన్ నగరంలో మోదీసభకు అనువైన రెండు ప్రాంతాలను ఎంపిక చేశారు. మహాబలిపురం సమీపం తిరువిడందై వద్ద సైనిక యుద్ధ సామగ్రి ప్రదర్శన జరిపిన ప్రాంతం మోదీ సభకు అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ స్థలంతోపాటు పూందమల్లి వద్దనున్న 'వేల్స్ ఫిల్మ్‌సిటీ' ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ రెండు ప్రాంతాలే కాకుండా చెంగల్పట్టు సమీపంలోను రెండు ప్రాంతాలను ఆయన పరిశీలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

(మొదటి పేజీ తరువాయి)

కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించ లేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది. దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలివస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు. ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.

# కోడి పందాల జోరు..

- **తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి**
- **ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు**
- **భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు**
- **ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు**
- **ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి**

విజయవాడ, **జనవరి14(జర్నలిస్ట్ వార్త);**



తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.



కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

# పల్లె సీమలు కళకళలాడాలి

(మొదటి పేజీ తరువాయి)



నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్స్ ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

# ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్

## పరేడ్ గ్రౌండ్‌లో సందడిగా ఎగిరిన పతంగులు -నోరూరించేలా స్వీట్ స్టాల్స్

హైదరాబాద్, **జనవరి14(జర్నలిస్ట్ వార్త);**



సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 'అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ 2026' ప్రారంభమైంది. రంగురంగుల పతంగులతో భాగ్యనగర ఆకాశం ఒక అద్భుతమైన కాన్వాస్‌లా మారిపోయింది. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలో ప్రపంచం నలుమూలల నుంచి కైట్ ప్లయర్స్ తరలివచ్చారు. రష్యా, పోర్చుగల్, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్, ఉక్రెయిన్, వియత్నాం, జపాన్, ఇటలీ, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి 19 దేశాల నుండి 40 మంది నిపుణులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అలాగే భారత దేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ స్థాయి కైట్ ప్లేయర్స్ పాల్గొని వైవిధ్యమైన పతంగులను ఎగురవేస్తున్నారు. భూమి నుండి ఆకాశానికి రంగురంగుల సందేశాలు పంపుతున్నారా అన్నట్టుగా గ్రౌండ్ అంతా పతంగులతో నిండి పోయింది. డాల్ఫిన్లు, కార్టూన్ క్యారెక్టర్లు, డ్రాగన్లు, భారీ ఆకారాల్లో ఉన్న గాలిపటాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజల ఉత్సాహం, ఆతిథ్యం అద్భుతం అని అంతర్జాతీయ ప్లయర్స్ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఏడాది మరికొన్ని పతంగులతో పాటు ప్రత్యేక ఆకర్షణలు కూడా తోడయ్యాయి. అక్కడ వివిధ రాష్ట్రాల సంప్రదాయ మిఠాయిల స్టాల్స్ ఆహార ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. జనవరి 16 నుంచి 18 వరకు పరేడ్ గ్రౌండ్‌లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, అలాగే గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్ కూడా జరగనున్నాయి. ఇదిలావుంటే కైట్ ఫెస్టివల్‌కు తోడు స్వీట్ ఫెస్టివల్ కూడా అలరించింది. రకరకాల స్వీట్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

# క్రీడా పోటీలు నిర్వహించిన తీరు స్ఫూర్తి దాయకం





## - ఎస్సై రాజేష్ రెడ్డి

**నర్సంపేట/జనవరి14 (జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట గ్రామంలో చెన్నారావుపేట గ్రామ యువత ఆధ్వర్యంలో సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య సహకారంతో, పిట్టల విజయ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడా పోటీల్లో అమీనాబాద్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ జట్టు విజయం సాధించగా, చెన్నారావుపేట గ్రామానికి చెందిన పవన్ జట్టు రన్నారప్ గా నిలిచింది. ఈ క్రికెట్ పోటీల్లో బెస్ట్ బౌలర్గా విజయ్,బెస్ట్ బ్యాట్స్మెన్ గా యాకోబ్ నిలిచి బహుమతులు అందుకున్నారు. ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి మరియు సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని యువత క్రీడల్లో ముందుండాలని, అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలను మరియు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా సమాజంలో యువత ప్రాముఖ్యతను సైతం వివరించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ శ్వేత కృష్ణ చైతన్య మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామ యువత ప్రతి సామాజిక కార్యక్రమంలో ముందుండటం మంచి పరిణామం అని ఎటువంటి కార్యక్రమానికైనా పోలీసులకు తమ సహకారాన్ని అందిస్తామని వారు అన్నారు. ప్రతి అంశంలో చెన్నారావుపేట గ్రామ యువత స్ఫూర్తిదాయకమని వారిని అభినందిస్తూ,యువతకు ప్రతి విషయంలో వెన్నుదన్నుగా నిలుస్తానని వారు అన్నారు. అదేవిధంగా మొదటి బహుమతి పదివేల రూపాయల నగదు అందించి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండో బహుమతిని పిట్టల విజయ జ్ఞాపకార్థం అతని కుమారుడు కుమారస్వామి ఐదువేల రూపాయల నగదును రెండో బహుమతిగా విజేతలకు అందించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అంతేకాకుండా బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ బహుమతులను గ్రామానికి చెందిన కుసుమ నరేందర్ అందించారు. అంతేకాకుండా క్రీడా మైదానాన్ని వార్డు సభ్యుడు లక్కరాజు సహకారంతో ఆటలకు అణువుగా మార్చారు. క్రీడా పోటీలకు సహకరించిన వారిని చెన్నరావుపేట గ్రామ యువత సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీలు నిర్వహించిన చెన్నారావుపేట గ్రామ యువత సభ్యులు ధీరజ్, సాయి వరుణ్, రోహిత్, రాకేష్, సామ్యూల్, సందీప్ కుమార్,డాన్ రాజు, కుశల్, సంతోష్ లను ఎస్ఐ రాజేష్ రెడ్డి మెడల్స్ అందజేసి అభినందించారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలి

**గ్రామాల్లో అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం -ఎమ్మెల్యే దొంతి ఎంపీ బలరాం నాయక్**





**నర్సంపేట జనవరి 14 (జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట పట్టణంలో శాంతి సేన రైతు పర్వస్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల అందాల పోటీల కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎంపీ పోరిక బలరాం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై గేదెలను,పాడి ఆవులను,అనేక జాతులకు చెందిన పశు వులను కుక్కలను,కోళ్లను పరిశీలించారు,అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పరిశ్రమ కూరగాయల పెంపకం అంతరించిపోతుందని గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి కోసం పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం చేపల పెంపకం వంటి ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని,చేలలో చిలకల్లో కూరగాయల మొక్కలను పెంచుకొని కుటుంబాలకు కొంత సహకారంగా ఉండాలని ప్రతి వస్తువు కొనుక్కునే విధంగా కాకుండా పాలు గుడ్లు కూరగాయలు కోళు ,,వంటి వాటిని ఇళ్లలోనే సమకూర్చుకోవడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం పడదని సూచించారు అంతరించిపోతున్న సంస్కృతిని శాంతి సేన రైతు పరపతి సంఘం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం అని సుచి చారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో
# ఘనంగా శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం





**గణపురం /జనవరి14(జర్నలిస్ట్ వార్త);**
గణపురం మండలంలోని పురాతన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా బుధవారం (భోగి పండుగను పురస్కరించుకొని) ఆలయ ప్రాంగణంలో శ్రీ గోదా దేవి, శ్రీ రంగనాథ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.లోకకళ్యాణార్థం నిర్వహించిన ఈ పవిత్ర మహోత్సవంలో బొల్లం అరుణ - భాస్కర్ దంపతులు కళ్యాణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ముసునూరి నరేష్ వేద మంత్రోచ్ఛారణల మధ్య, శాస్త్రోక్తంగా స్వామి వారికి, అమ్మవారికి మాంగళ్య ధారణ గావించారు. గోదా దేవి శ్రీరంగనాథుడిని పతిగా పొందిన ఘట్టాన్ని అర్చకులు భక్తులకు కళ్లకు కట్టినట్లు వివరించారు.ముందుగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ వేడుకను వీక్షించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మరియు కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దంపతులు



**కొత్తగూడెం/జనవరి14(జర్నలిస్ట్ వార్త);**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దంపతులు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో కళకళలాడుతు ఉండాలని, మంచిగా పంటలు పండి రైతులు ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆ ఏడు కొండల వాడిని కోరుకుంటున్నట్టు తెలిపారు

## క్యాంపు కార్యాలయంలో భోగి మంటల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు



**భూపాలపల్లి /జనవరి14 (జర్నలిస్ట్ వార్త);**భూపాలపల్లి జిల్లా క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యులతో కలిసి భోగి పండుగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భోగి పండుగను పురస్కరించుకుని భోగి మంటలు వెలిగించి, పాత ఆలోచనలు, అరిష్టాలను దూరం చేసి, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ద్వారా ఐక్యత, ఆనందం మరింత పెరుగుతాయని తెలిపారు. రైతన్నల కష్టానికి గౌరవం తెలిపే పండుగగా భోగిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భోగిమంటల వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి



**తల్లాడ/జనవరి14(జర్నలిస్ట్ వార్త);** మండల పరిధిలో భోగి పండుగ సందర్భంగా భోగి మంటలతో ఆటలు ఆడుతూ సంక్రాంతి పండుగ కు ముగ్గులతో ప్రతి ఇంటి ముందూ చాలా చక్కగా వేసుకొని సరదాగా కుటుంబ సభ్యులతో గడపటం జరిగింది. సర్పంచ్ పెరిక నాగేశ్వరావుఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, దగ్గులు శ్రీనివాస్ రెడ్డి, మండలప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దేధిప్యమనంగా వెలిగే భోగి మంటలు మీకు మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా ఆకాంక్షిస్తున్నారు. వారి ఇంటి వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో గడిపారు గంగిరెద్దుతో బసవన్నలు కొద్ది సేపు పండుగ పూట ఆడించడం జరిగింది. ఈ పండుగ వేళ ప్రతి ఒక్కరికి మంచిగా కలిసి రావాలని రైతులకు పండి పంటలతో కొత్త సంవత్సరం లో పంటలు మంచిగా పండాలని కోరుతూ ఈ కార్యక్రమంలో మొక్క కృష్ణార్జున, తిరుపతిరావు ,నాగేశ్వరావు, శ్రీకృష్ణ కమిటీ సభ్యులు వార్డు నెంబర్లు పెద్దలు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండించిన
# సీనియర్ జర్నలిస్ట్ కొట్టే లెనిన్ సుధాకర్



**హనుమకొండ బ్యూరో / ధర్మసాగర్/ జనవరి 14 (జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్‌లో సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీనియర్ జర్నలిస్ట్ కొట్టే లెనిన్ సుధాకర్ తీవ్రంగా ఖండించారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి జర్నలిస్టుల ఇళ్లపై దాడులు చేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులను నేరస్తులుగా చిత్రీకరించడం సరికాదని స్పష్టం చేశారు. మీడియా స్వేచ్ఛపై ప్రభుత్వాలు దాడులు చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన పత్రికా రంగాన్ని అణిచివేసే ప్రయత్నాలు సహించబోమన్నారు.
అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని, ఇటువంటి చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కులు, భద్రత కోసం అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని కొట్టే లెనిన్ సుధాకర్ పిలుపునిచ్చారు.













## చికిత్స పొందుతూ మహిళ మృతి



**రాయపర్తి/జనవరి 14(జర్నలిస్ట్ వార్త):**చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన నార్లాపురం జయమ్మ(40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేదని తెలిపారు.జయమ్మ కూతురు నార్లపురం శిరీష ఇటీవల ప్రేమ వివాహం చేసుకోవడంతో మనస్తాపం తో జయమ్మ ఈ నెల 11 న గడ్డి మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడింది.గమనించిన కుటుంబ సభ్యులు జయమ్మను తొర్రూర్ లోని ప్రైవేట్ హాస్పటల్లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించి జయమ్మ బుధవారం చనిపోయినట్లు తెలిపారు.కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపారు.

## శరణాలయంలో దుప్పట్లు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**వేంసూరు/జనవరి14(జర్నలిస్ట్ వార్త);**
మండల పరిధిలో భోగి సంక్రాంతి పండగ సందర్భంగా వృద్ధులశరణాలయంలో తెలుగుదేశం పార్టీ నుండివస్త్రాలు పళ్ళు వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి సంబారు సత్యనారాయణ చీరలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు బొంతు భాస్కరరావు, మండల అధ్యక్షుడు భీమిరెడ్డి మురళీ కృష్ణారెడ్డి, మహిళా కార్యదర్శి బొంతు విజయలక్ష్మి నాయకులు బిట్ర మధుసూదన్ రావు, షేక్ బోలా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జనవరి 14 (జర్నలిస్ట్ వార్త);**
నర్సంపేట పట్టణానికి చెందిన 8వ వార్డు లో అభివృద్ధి పనులకు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,ఎంపీ పోరిక బలరాం నాయక్ శంకుస్థాపనలు చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కార్యకర్తలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత



**రాయపర్తి/జనవరి 14(జర్నలిస్ట్ వార్త):**క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి షటిల్ పోటీలలో గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలని అన్నారు క్రీడలు మానసిక ప్రశాంతతకు శారీరకద్రత్వానికి దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని యువకుల క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారే సహేంద్రబిక్షపతి,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, జీవన్, ఉబ్బని మధు, పిరని రవీందర్, ఐత జంపి, గారే నరేష్, అఖిల్ సతీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




**రాయపర్తి/జనవరి 14(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కేశవపూర్ గ్రామానికి చెందిన సింగాపురం ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివ దేహానికి సర్పంచ్ గుజే సుధాకర్ పూల మాల వేసి నివాళు లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెదలు బిక్షపతి,గర్వందుల భాస్కర్,గాజుల నరేందర్,మద్దెల కొమురయ్య,పూజారి కుమార్,గోలి ఇంద్రా రెడ్డి,సాకలి ఎల్లయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుముల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 18న సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం బ్యూరో/జనవరి14 (జర్నలిస్ట్ వార్త);**
సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ జనవరి 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి జనవరి 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల ప్రక్కన హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో ఉంచే విధంగా సిద్ధం చేయాలని



అన్నారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ కోసం మంచి వాహనాలను ఎంపిక చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో చేస్తున్న కార్యక్రమ వివరాలను శాఖల వారీగా అందించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల నిరుపేద విద్యార్థికి చేయుత.

### - దాతృత్వం చూపిన విశ్రాంత ఉద్యోగి.



**సత్తుపల్లి/జనవరి 14(జర్నలిస్ట్ వార్త):** బ్రహ్మకుమారిస్ సంస్థలో సేవలందిస్తున్న రోడ్లు భవనాల శాఖ విశ్రాంత ఉద్యోగి (సత్తుపల్లి ) సూరవరపు వెంకట్రావు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న త్రివేణీ కుమార్ అనే ప్రతిభగల నిరుపేద విద్యార్థికి రెండు జతలు బట్టలు , ఆర్థిక సహాయం అందజేసి ఆ విద్యార్థి పట్ల మరో మారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. బుధవారం భోగి పర్వదినం సందర్భంగా సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాల సంఘ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు ( విశ్వశాంతి విద్యాలయం) చే ఈ సహాయాన్ని అందజేశారు. త్రివేణి నేపథ్యం : ఖమ్మం సమీపంలో పొన్నెకల్లు కు చెందిన త్రివేణి కుమార్ ప్రస్తుతం స్థానిక విద్యా భారతి జూనియర్ కళాశాల యాజమాన్యం జీ.వి. లింగారెడ్డి ,సత్యనారాయణ సాకారంతో అదే కళాశాలలో చదువుతున్నాడు. స్థానిక అనాధ పిల్లల ఆశ్రమం లో ఉంటూ 2 నుంచి 10వ తరగతి వరకు విశ్వశాంతి విద్యాలయం సహకారంతో అదే పాఠశాలలో చదివాడు. 10వ తరగతిలోహిందీ లో (8/10) మినహా మిగిలిన అన్ని సబ్జెక్టులలో 10/10 జీపీఏ మార్కులు సాధించాడు.

## త్రికుటేశ్వర ఆలయంలో మహా అన్నప్రసాదం

**సంక్రాంతి, కనుమ ప్రత్యేకం..**

**కొత్తకొండ బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తులకు ఆహ్వానం**

**త్రికూటేశ్వరుని దర్శనంతో పుణ్యఫలం**

**భీమదేవరపల్లి/జనవరి14 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలోని త్రికూటేశ్వర ఆలయంలో బుధవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా విజయవంతమైంది. సుమారు 5వందలకు పైగా భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి మరియు కనుమ పర్వదినాల సందర్భంగా కూడా మహా అన్నప్రసాద వితరణ కొనసాగుతుందని



తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మ.12 గం.ల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అన్నప్రసాదం సమయాన్ని పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ జాతరకు వచ్చే భక్తులు తప్పకుండా ముత్తారం త్రికూటేశ్వర ఆలయాన్ని దర్శించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి




చేశారు. ఇక్కడ త్రికూటేశ్వరుని దర్శించుకోవడంతో పాటు, బ్రహ్మసూత్రం గల శివలింగాన్ని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు కీలక పాత్ర పోషించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వసతి మరియు శుభ్రత చర్యలు సముచితంగా ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.

# మూడు నెలలుగా జీతాలు అందక మిషన్ భగీరథ కార్మికులు అర్ధనాదాలు.

**ఆర్థిక ఇబ్బందుల్లో మిషన్ భగీరథ కార్మికులు.**

**జీతాలు ఇవ్వండి ప్రాణాలు కాపాడండి.**

**ఎల్ అండ్ టి ఆఫీస్ ముందు కార్మికులు నిరసన.**





**వైరా/జనవరి14(జర్నలిస్ట్ వార్త)** గత మూడు నెలలుగా వేతనాలు అందక పోవడంతో మిషన్ భగీరథ కార్మికులు కన్నెర్రజేశారు . జేపీసీ ఆధ్వర్యంలో ఖమ్మం లోని ఎల్ అండ్ టి కార్యాలయాన్ని ముట్టడించి, ఆఫీస్ గేట్లు కు తాళం వేసి నిరసన చేపట్టారు. ఇంటింటికి మంచినీరు అందిస్తున్న తమకు సంక్రాంతి పండగ పూట జీతాలు ఇవ్వకపోవడంతో మిషన్ భగీరథ కార్మికులు ఆకలితో అలమటిస్తున్నాయని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ అండ్ టి యాజమాన్యం స్పందించి మూడు నెలల జీతాలు బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జేపీసీ నాయకులు మాట్లాడుతూ ఎల్ అండ్ టి యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం కార్మికుల్ని ఇబ్బందులకు గురి చేస్తూ అగ్రిమెంట్ ప్రకారం ప్రతినెల జీతాలు ఇస్తామని ఇవ్వకపోవడం. కార్మికులు పడుతున్న బాధలు వర్ణతీతంగా ఉన్నాయని జేపీసీ నాయకులు తెలియపరిచారు. దానిలో భాగంగా మేము ఎప్పుడైనా స్కీములు బంద్ చేసి ధర్నా చేస్తే తప్ప ఎల్ అండ్ టి యాజమాన్యం జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ఈ కాంట్రాక్ట్ కార్మికుల కష్టాల్ని ప్రభుత్వం గుర్తించి స్పందించి కాంట్రాక్ట్ వ్యవస్థను తీసేసి కార్పొరేషన్ లో కలపాలని ప్రభుత్వాన్ని జేపీసీ నాయకులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న. ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షుడు వేల్పుల అనంత రాములు, ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, సహాయక కార్యదర్శి గోడ్ల నరసింహారావు, పళ్ళ మధుసూదన్ రెడ్డి, లగడపాటి జోగారావు, జంగం నరసింహారావు,కోపూరి నాగేశ్వరరావు, కంచి పోగు ఉపేందర్, ఏదునూరి సురేష్, బి ఆర్ టి యు గౌరవ అధ్యక్షుడు మద్దెల రవి, జిల్లా అధ్యక్షుడు కిన్నెర లక్ష్మణ్, సిఐటియు అధ్యక్షులు అన్న వెంకయ్య, కార్యదర్శి పాప కంటి రాంబాబు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ, ఉప సర్పంచ్ ఇనుపనూరి సుహాసి ని సత్కరించిన విశ్వబ్రాహ్మణుల సంఘం మండల కోశాధికారి గంటల వెంకటాచారి





**తల్లాడ/జనవరి14(జర్నలిస్ట్ వార్త):**
మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘ మండల కోశాధికారి గంటల వెంకటాచారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, అభినందన సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా కుర్నవల్లి గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ, ఇనుపనూరి సుహాసి ని బ్రాహ్మణుల సంఘం మండల కోశాధికారి గంటల వెంకటాచారి ప్రత్యేకంగా, శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఉమర్ సాహెబ్, మహమ్మద్ హుస్సేన్ ల జ్ఞాపకార్థంగా నిరుపేదలకు100 దుప్పట్లు పంపిణీ.గ్రామ లోరామాలయం గుడి దగ్గర మస్తాన్ అండ్ బ్రదర్ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులైన ఉమర్ సాహెబ్- మహమ్మద్ హుస్సేన్ ల జ్ఞాపకార్థకంగా నిరుపేదలైన ప్రజలకు 100 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. దుప్పట్లు పంపిణీ చేసిన మస్తాన్ అండ్ బ్రదర్స్ కి గ్రామ ప్రజల ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఎక్కిరాల శేషమ్మ, ఉప సర్పంచ్ ఇనపనూరి సుహాసి ని ప్రత్యేకంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాల్వాలతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎస్.కె మస్తాన్, ఎస్.కె మదర్ సాహెబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు బాపిరెడ్డి , ఐలూరి వెంకట కోటారెడ్డి, శివారెడ్డి, ఎక్కిరాల పాపులు, ఇనుపనూరి వీరస్వామి, యూత్ నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువజన సంఘాలే గ్రామ అభివృద్ధికి పట్టుకొమ్మలు

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి

**నెక్కొండ/జనవరి14(జర్నలిస్ట్ వార్త):**
మండలం చంద్రుగొండ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక అంబేద్కర్ భవనంలో ఎన్నికల పరిశీలకులు మాంకాల యాకాంబ్రం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది, ఇట్టి కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లాఅధ్యక్షులు మాంకాల యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యువజన సంఘ సభ్యులు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, గ్రామంలో ప్రధాన భూమిక పోషించి గ్రామాభివృద్ధికి భాగస్వామ్యం కావాలని, భారత రాజ్యాంగ హక్కులను,విలువలను ప్రజలకు అవగాహన కల్పించి సామాజిక చైతన్యం చేయాలన్నారు, అనంతరం


ప్రధాన కార్యదర్శి:- మాంకాల, రాజు


అధ్యక్షులు:-మాంకాల మధుకర్

నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది
గ్రామశాఖ అధ్యక్షులు మాశీకాల మధుకర్, ఉపాధ్యక్షులు భాకి సునీల్, ప్రధాన కార్యదర్శి మాశీకాల రాజు, కోశాధికారి మాశీకాల చంటిబాబు, గేమ్స్ సెక్రటరీ బాకీ అఖిల్, ఆర్గనైజర్స్ మాశీకాల ప్రమోద్, మాశీకాల ప్రకాష్, మాంకాల ప్రేమ్ సంగీత్, కార్యవర్గ సభ్యులుగా సింగారపు అశోక్, బాకీ అనిల్, మాశీకాల ఫ్రాంక్లిన్, ఆముదాల లెనిన్, బాకీ ముఖేష్, గౌరవ సలహాదారులుగా మాశీకాల వీరస్వామి, బాకీ బిక్షపతి, మాంకాల కర్ణాకర్(చిన్న) , కొత్తూరు నవీన్, మాంకాల గణేష్ లను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామశాఖ సభ్యులు పాల్గొన్నారు.

# మకర సంక్రాంతి
# మారుతున్న కాలంలో మరిచిపోతున్న విలువలు

పండుగలంటే ఇప్పుడు చాలా మందికి సెలవులు, వినోదం, ఆడంబరమే గుర్తుకొస్తున్నాయి. కానీ ఒకప్పుడు పండుగ అనేది జీవన తత్వం. మన సంస్కృతి, మన ఆలోచన విధానం, మన సామాజిక బాధ్యతలను ప్రతిబింబించేది. ఆ కోవలో మకర సంక్రాంతి ప్రత్యేకమైనది. ఇది కేవలం సంప్రదాయ పండుగ కాదు; రైతు శ్రమకు గుర్తింపు, ప్రకృతితో మనిషి అనుబంధానికి ప్రతీక, సామాజిక ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం.సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఉత్తరాయణ పుణ్యకాలంతో సంక్రాంతి ఆరంభమవుతుంది. శాస్త్రీయంగా చూస్తే ఇది ప్రకృతి మార్పును సూచించే దశ. సామాజికంగా చూస్తే ఇది రైతు జీవితంలో కష్టానికి ఫలితం దక్కే సమయం. అందుకే సంక్రాంతిని 'రైతు పండుగ'గా పిలుస్తారు. అయితే నేడు రైతు పరిస్థితి ఏమిటి? పండుగ రోజు తప్ప మిగతా రోజుల్లో అతడి కష్టాన్ని మనం ఎంతవరకు గుర్తిస్తున్నాం అనే ప్రశ్నను ఈ పండుగ మన ముందుంచుతోంది.భోగి మంటలతో పాతవి కాలిపోతాయని మనం నమ్ముతాం. కానీ నేడు కాలిపోతున్నవి పాత అలవాట్లే కాదు -- విలువలే. వినియోగవాద సంస్కృతిలో పండుగల ఆత్మ మసకబారుతోంది. భోగి అంటే కొత్త వస్తువుల కొనుగోలు అనే భావన పెరుగుతోంది. కానీ భోగి అసలు సందేశం –



– పాత ఆలోచనలను వదిలి కొత్త దారిలో సాగాలన్న సంకల్పం.మకర సంక్రాంతి రోజు గ్రామాలు పండుగ వాతావరణంతో కళకళలాడతాయి. ముగ్గులు, గొబ్బిళ్లు, పంటల పూజలు మన సంస్కృతికి అద్దం పడతాయి. నువ్వులు--బెల్లం పంచుకోవడంలో దాగి ఉన్న తాత్పర్యం ఎంతో గొప్పది. 'కలిసుంటే తీయగా ఉంటుంది' అన్న జీవన సత్యాన్ని ఈ పండుగ సూటిగా చెబుతుంది. కానీ నేటి సమాజంలో మనం కలిసుండడం తగ్గి, విడివిడిగా జీవించడం పెరిగింది.

కనుమ రోజున పశుసంపదకు చేసే పూజలు ఒక సందేశాన్ని ఇస్తాయి. వ్యవసాయం మనిషి ఒక్కడి శ్రమ కాదు; ప్రకృతి, పశువులు, సమిష్టి కృషి ఫలితం. అయితే ఆధునిక వ్యవసాయ విధానాల్లో ఆ సమతుల్యత దెబ్బతింటోంది. భూమి తల్లిలా భావించే దృక్పథం తగ్గిపోతోంది. ఇది ఆలోచించాల్సిన అంశం.గాలిపటాలు ఎగరవేయడం పిల్లల ఆటగా కనిపించినా, దాని వెనుక ఆశావాదం ఉంది. ఆకాశం వైపు చూస్తూ కలలు కనే మనస్తత్వం ఉంది. కానీ నేడుపిల్లలకలలుసెల్‌ఫోన్లస్క్రీన్లలోనేపరిమితమవుతున్నాయి. పండుగలు కూడా డిజిటల్ శుభాకాంక్షలకే పరిమితమవుతున్నాయి.

సంక్రాంతి మనకు నేర్పే అసలు పాఠం స్పష్టం. శ్రమను గౌరవించాలి. ప్రకృతిని కాపాడాలి. కుటుంబ బంధాలను బలపరచాలి. సంప్రదాయాలను కాలానుగుణంగా సంరక్షించాలి. ఇవి మాటల్లో కాదు -- ఆచరణలోకి రావాల్సిన విలువలు.మకర సంక్రాంతి ఒక రోజుకు పరిమితమైన పండుగ కాదు. అది మన జీవన విధానాన్ని సరిచేసే అవకాశం. రైతు ముఖంలో చిరునవ్వు కనిపించినప్పుడే ఈ పండుగకు అర్థం ఉంటుంది. ప్రకృతితో సమతుల్యత సాధించినప్పుడే దీని సందేశం సార్ధకమవుతుంది.మారుతున్న కాలంలో మరిచిపోతున్న ఈ విలువలను మళ్లీ గుర్తు చేయడమే మకర సంక్రాంతి అసలు అవసరం. అప్పుడే ఇది నిజమైన పండుగగా నిలుస్తుంది.


సీనియర్ జర్నలిస్ట్ కొట్టే లెనిన్ సుధాకర్
9908401581

# భోగి పండ్లు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన దగ్గుల.శ్రీనివాస రెడ్డి దంపతులు



**తల్లాడ/జనవరి14(జర్నలిస్ట్ వార్త);**తల్లాడ మాజి గ్రామ పంచాయతీ విడిసి చైర్మన్ దగ్గుల. శ్రీనివాస రెడ్డి దంపతులు భోగి పండుగ సందర్భంగా వారి నివాసం లో మనవడు మనవరాళ్ల కి భోగి పండ్లు పోసి శ్రీకర్ రెడ్డి, మైహిత రెడ్డి లను చిన్నారులను ఆశీర్వదించారు. కుమారుడు ఉమేష్ రెడ్డి సింధు దంపతుల కుమార్తె , పుల్లారెడ్డి సౌమ్య రెడ్డి దంపతుల కుమారుడు లకు భోగి పండ్లు పోసి తాతయ్య నాయనమ్మ, శ్రీనివాసరెడ్డి లలిత కుమారి దంపతులు కోడళ్లను, మనవడు మనవ రాళ్ళను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు దగ్గుల. నర్సిరెడ్డి, అప్పిరెడ్డి, శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హావల్దార్ పల్లిలో ఘనంగా భోగి వేడుకలు



**భీమదేవరపల్లి/జనవరి14 (జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం అనుబంధ గ్రామం హావల్దార్ పల్లిలో బుధవారం భోగి మంటలు వేసి భోగి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక యువకులు కత్తుల అజయ్, గూళ్ల తిరిష్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేసిన ప్రాంతాన్ని అందంగా అలంకరించారు. కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్ హాజరై భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి రోజు వేసే భోగి మంటలు పాతను వదిలి కొత్తను ఆహ్వానించడానికి సంకేతమన్నారు. కార్యక్రమంలో నాయకులు కొర్ర శ్రీకాంత్, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ముదిరాజ్ సంఘం నాయకులు



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి14 (జర్నలిస్ట్ వార్త);**
మండలంలోని తాటికొండగ్రామంలో మల్లన్నగండి రిజర్వాయర్ మత్స్య సొసైటీ డైరెక్టర్ నారబోయిన మల్లేశం ఇటీవల మృతి చెందడం జరిగింది.విష యం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామ ర్శించారు. మృతుడి కుటుంబానికి 7500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్నివేళలా అండ గా ఉంటామని అధైర్యపడొద్దు అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమనిషి నారదాస్ కుమార్, తాటికొండ వార్డు సభ్యుడు పండుగ నరసయ్య,ముదిరాజ్ సంఘం కులపెద్దమనుషులు నారాబోయిన శ్రీనివాస్, నీల వెంకట్నర్సు, బోయిని ఎల్లయ్య, గుర్రపు బిక్షపతి, సాయిరెడ్డి పెద్దాపురం, పండుగ చంద్రయ్య, నల్ల రాజు, చొక్కయ్య, పెద్దపురం, నరసయ్య,! తదితరులు పాల్గొన్నారు.


రైతు సోదరులకు, పత్రిక పాఠకులకు, అందరికీ
సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు
చీకటి వసంతరావు...,
భవిష్య డ్రిప్ ఇరిగేషన్ డీ సి ఓ, ఖమ్మం,







# ప్రాణం తీసిన పతంగి మాంజా

## బైక్‌పై వెళ్తుండగా మాంజా తగిలి కోసుకుపోయిన మెడ

సంగారెడ**జనవరి14(జర్నలిస్ట్ వార్త);**



పతంగి మాంజా ఓ వ్యక్తి ప్రాణం తీసింది. గొంతుకు కోసుకుని మృతిచెందాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పరిధిలోని సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలో బుధవారం జరిగింది. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ ప్రాంతానికి చెందిన అవదేష్ కుమార్(38) వరి కోతల సమయంలో పసల్‌వాది గ్రామానికి వచ్చి కొద్దిరోజులుగా ఇక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం మధ్యాహ్నం బైక్‌పై పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి ఫసల్‌వాది వెళుతున్న క్రమంలో పతంగి మాంజా గొంతుకు బలంగా కోసుకుపోయింది. తీవ్రంగా గాయపడి కింద పడిపోయాడు. వెంటనే అతడిని 108 ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుమారుడు భానుప్రతాప్ భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో దారుణ ఘటన

## 600 కుక్కలను హతమార్చి పాతిపెట్టిన సర్పంచ్‌లు

## జంతు ప్రేమికుల ఫిర్యాదుతో వెలికితీసి పోస్ట్‌మార్టమ్



కామారెడ్డి**జనవరి14(జర్నలిస్ట్ వార్త);**
మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు.. సుమారు 600 కుక్కలను చంపి పూడ్చేశారు. ఈ ఘటన సంచలనం రేపుతోంది. పాల్వంచ, ఫరీద్‌పేట, బండరామేశ్వర్ పల్లి, భవాని పేట్, వాడి గ్రామ పంచాయతీ పరిధిల్లో ఉండే వీధి కుక్కలకు విష ఇంజక్షన్లు, గుళికలు పెట్టి హతమార్చినట్టుగా జంతు ప్రేమికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో.. పాతిపెట్టిన శునకాల మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికితీసి.. వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. కుక్కల మృతిపై స్టే అనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా మేనేజర్ మాట్లాడుతూ.. తమకు తెలిసిన సమాచారం మేరకు ఆయా గ్రామాలలో పర్యటించి సుమారు 5 ఊర్లలో 600 కుక్కలను విష ఇంజక్షన్లు, గుళికలతో చంపివేసి గ్రామ శివారులో పాతిపెట్టినట్లుగా ఆనవాళ్లు లభించినట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కుక్కలను గ్రామాల నుంచి తరిమేస్తామంటూ కొందరు సర్పంచ్‌లు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకునేందుకు ఇలా మూగజీవులను చంపడం ఎంతవరకు సమంజసమని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా ఇంజక్షన్ ఇవ్వాలని సూచించారు. జంతువుల పట్ల ప్రేమగా ఉండాలి తప్ప.. వాటిని హతమార్చడం ఎంతవరకు సమంజసమని అనిమల్ లవర్స్ ప్రశ్నించారు. అనంతరం.. ఈ విషయమై స్థానిక మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సర్పంచ్‌లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులైన సెక్రెటరీలు కలిసే శునకాలను చంపివేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ స్పందిస్తూ.. సదరు ఐదు గ్రామాల సర్పంచులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులు అక్రమం

## తీవ్రంగా ఖండించిన ఏపీయూడబ్ల్యూజే

**విజయవాడ,: జనవరి14(జర్నలిస్ట్ వార్త);**ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వంపై విమర్శలు చేయడం, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మాత్రమే కారణంగా జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెర్చ్ వారెంట్ లేకుండా చానెల్ కార్యాలయంలోకి పోలీసులు ప్రవేశించి సోదాలు నిర్వహించడం పూర్తిగా అన్యాయమని అన్నారు. పండుగ సమయంలో అర్ధరాత్రి వేళ జర్నలిస్టుల ఇళ్లలోకి వెళ్లి తలుపులు పగలగొట్టి అరెస్టులు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. నిర్దిష్ట విధి విధానాలను పాటించకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు సుబ్బారావు.. ఇది పత్రికా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు. జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. టెలికాస్ట్ అయిన వార్తలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ఫిర్యాదు చేయాల్సిందే తప్ప జర్నలిస్టులను అరెస్టు చేయడం సరికాదన్నారు.. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్ సుధీర్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ చేసింది.

# దైవ భక్తిలో పిల్లను పెంచాలి...

## ఘనంగా నిత్యాన్వి మొదటి బర్త్ డే

























**హనుమకొండ/జనవరి14(జర్నలిస్ట్ వార్త);**
దైవ భక్తిలో పిల్లను పెంచాలని పాస్టర్ ఉదయ్ శామ్యూల్ , పాస్టర్ సుమన్ లు అన్నారు. బుధవారం హనుమకొండ లో లస్కర్ సింగారం కాలనీలో సింగారపు సునీల్ మౌనిక కుమార్తె నిత్యాన్వి మొదటి బర్త్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతనియ బాప్టిస్ట్ సంఘం పాస్టర్ ఉదయ్ శామ్యూల్ వాక్యోపదేశ సందేశం అందించ గా సంఘ పెద్దలు ప్రవీణ్ పుట్టు వెంట్రుకలకు, బర్త్ డే కేక్ కట్ కోసం ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా నల్లబెల్లి గ్రామం పాస్టర్ సుమన్ మాట్లాడుతూ దేవుడు ఇచ్చే బహుమానమే పిల్లలని వారిని దైవభక్తిలో పెంచాలన్నారు. ఏసుప్రభు జీవన విధానం లోక పాపముల కోసం తాను చేసిన త్యాగంను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరలోక రాజ్యం కోసం మానవుడు జీవించవలసిన విధివిధానాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలిపారు. ఇతరులను ప్రేమించే మంచి మనసు ఉండాలని ఈర్ష భేదాభిప్రాయాలు లేకుండా ఉండాలన్నారు. దేవుడు ప్రేమించి ఇచ్చినటువంటి కూతురు, కుమారులను, ఆస్తి అంతస్తులను, ఉద్యోగం అధికారంలను దుర్వినియోగం చేసుకోవద్దని. ప్రతిది దేవుడు ప్రేమించి ఇచ్చాడని మనసులో తలుచుకోవాలన్నారు. అహంకారపూరితంగా వ్యవహరించకూడదని, తనను తాను తగ్గించుకొని ఉన్న ప్రతి వారు దేవుని దృష్టిలో హెచ్చించబడతారన్నారు. సునీల్ మౌనికలక్ కుమార్తె నిత్యాన్వి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉంటుందని, కుమార్తపై దైవదృష్టి ఉంటుందని పాస్టర్లు శుభవచనాలు పలికారు. కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు సంఘ పెద్దలు చిన్నారిని దీవించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగారపు జార్జి, సింగారపు అనిల్ మౌనిక, సంఘ పెద్దలు అబ్రహం, బిర్రు భాస్కర్, రజిత కుమార్, దయాకర్ కృష్ణవేణి, సౌజన్య, బిర్రు కరుణాకర్, చక్కని, వ్యాహిత, తదితరులు పాల్గొన్నారు.

